తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
23 ఏప్రిల్ 2025
పేజీలు : 8

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి







**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు.భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కళాశాలలో మార్కుల సునామీ..

- ఇంటర్ ఫలితాల్లో అన్ని గ్రూపులలో టాప్ మార్క్స్..
- ఐపిఈ పరీక్షలో సత్తా చాటిన స్టూడెంట్స్..
- కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్..


990 S.RITHVIKA | 988 O.YASHWANT | 975 A.PALLAVI
957 .DEEKSHITH GOU | 936 R.AKSHAYA | 933 AVERIYA MUSKAN


485 SKAN ANJU | 483 P.SINDHUJA | 482 R.BHAVYA | 465 T.SHASHANK
461 CH.SATHWIK | 461 HUZAIFA | 460 SRINIHARIKA | 425 M.SATHWIKA

గోదావరిఖని, జనంసాక్షి :
ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ ఫలితాల్లో స్థానిక కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల మార్కుల సునామీ సృష్టించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ 990 ఎస్.రిత్విక, 988 ఓ.యశ్వంత్, బైపిసి ఎం.దీక్షిత్ గౌడ్ 957, జవేరియా ముస్కాన్ 933, సీఈసీ ఆర్.అక్షయ 936, ప్రథమ సంవత్సరం ఎంపీసీ టి.శశాంక్ 465, సిహెచ్.సాత్విక 461, హుజాయిఫా 461, బి.శ్రీ నిహారిక 460, బైపీసీ ఎం.సాత్విక 425, సీఈసీ ముస్కాన్ అంజుమ్ 485, పి సింధుజ 483, ఆర్.భవ్య 482 మార్కులు సాధించి రికార్డు సృష్టించినట్లు ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ అండ్ చైర్మన్ డాక్టర్ నాగండ్ల జమున రవికుమార్. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అని,పట్టుదల, సాధన, లక్ష్యం విజయానికి సూత్రాలు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి విశిష్ట కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ లెక్చరర్లకు కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు తర్వాత చదువును ఇలాగే విజయవంతంగా పూర్తి చేసి సమాజంలో ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను

# విజయవంతం చేయాలి

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :
ఈనెల 27 న బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ సభ ను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన రజతోత్సవ సభ పోస్టర్నుసోమవారం ఆవిష్కరించి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి సుమారు పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు.నేటి బీఆర్ఎస్ పార్టీ, అనాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ సభను తెలంగాణ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో నిర్వహిస్తున్నామన్నారు.ఈ సభ యావత్ తెలంగాణ చరిత్రలోనే అత్యంత గొప్ప సభ కానున్నదని ఆయన వెల్లడించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి, ప్రజల్లో ఒక ఉత్సాహాన్ని రేకెత్తించడానికి, ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతొందని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

మిగతా 2లో

# సుదీర్ఘ పోరాటంలో ఆది శ్రీను గెలుపు

**15 సంవత్సరాలు కోర్టును రాజ్యాంగాన్ని మోసగించిన మాజీ ఎమ్మెల్యే**

**30 లక్షల జరిమానా విధించిన కోర్టు రమేష్ బాబు**



**కథలాపూర్ (జనంసాక్షి):**
మండలంలోని భూషణరావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు. 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత గెలుపొందిన ఆది శ్రీనన్న ని ఉద్దేశించి భూషణం పేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్ కథలాపూర్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ మాట్లాడుతూ గడచిన గతి 15సంవత్సరాలుగా అటు కోర్టును రాజ్యాంగాన్ని ప్రజలను మోసగించినటువంటి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు దోషిగా తెలుస్తూ 30 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు తీర్చడం జరిగింది చివరికి న్యాయం పక్షాన నిలబడ్డ ఆది శ్రీనివాస్ గెలుపొందడం జరిగిన సందర్భంగా సంబరాలు నిర్వహించడం జరుగుతుందని మాట్లాడారు, ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం స్వామి రెడ్డి,మామిడిపల్లి శేఖర్ రెడ్డి, గోపిడి మధుసూదన్ రెడ్డి, దాసరి పెద్ద అంజయ్య, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, గోపిడి మారుతి రెడ్డి, బంటు సురేష్, బుర్రి శ్యామ్, గ్రామ యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్లు తనఖీ నిర్వహించిన మున్సిపల్ అధికారులు

పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :



పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆదేశాల మేరకు రెండో రోజు పెద్దపల్లి పట్టణంలోని పలు రెస్టారెంట్లలో మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రెస్టారెంట్ల లో నిల్వ ఉంచిన చికెన్ మరియు ఇతర ఆహార పదార్థాలను గుర్తించి యజమానులకు మున్సిపల్ సిబ్బంది 10,000)- రూపాయలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,టెక్నికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు అనిల్,సుధీర్, ప్రదీప్ పాల్గొన్నారు.

### డబుల్ బెడ్ రూమ్ బీటి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) : పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రాంపల్లి లోని డబల్ బెడ్ రూంల వద్ద జరుగుతున్న బిటి రోడ్డు పనులను మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్ రాముడు పాల్గొన్నారు.



# నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలని మేనేజర్‌కు వినతి

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :
సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని టీబీజీకెఎస్ నాయకులు ప్రాజెక్టు మేనేజర్, వకీలుపల్లి గని మేనేజర్‌లకు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్‌లో, వకీలుపల్లి గని, ఏరియా వర్క్‌షాప్, ఎస్‌అండ్‌పీసీతోపాటు వివిధ విభాగాల్లో అధికారులకు వివిధ సమస్యలతో కూడిన వినతి సమర్పించడం జరిగిందన్నారు. టీబీజీకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి పిలుపు మేరకు దశల వారి పోరాటంలో భాగంగా సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, కార్మిక సంక్షేమ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ మాట్లాడుతూ....సింగరేణి సంస్థపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేక భావంతో నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని, ఆ ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సంస్థ ఉనికిని దెబ్బ తీసే విధంగా ప్రవర్తిస్తున్న తీరుని



నిరసిస్తూ పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, భావితరాలకు జీవనోపాధి కల్పించాలన్నారు. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా ఉండాలని దీనిని టీబీజీకెఎస్ వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో నాయకులు బేతి చంద్రయ్య ఐ. సత్యం, చల్ల రవీందర్ రెడ్డి అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, ముస్కుల అనిల్ రెడ్డి, బేతి రవితేజ, కూర తిరుపతి, గని, మార్క నరేష్, హరిప్రసాద్, సాగి వెంకటేశ్వర్లు, రమేష్, ఇరుమల్ల శ్రీనివాస్, ఇదునూరి మహేందర్, మబ్బు నాగయ్య, రాంచంద్రారెడ్డి, కత్తుల రాజా, దేవేందర్ రెడ్డి, రవి, అమరగాని శీను, బండారి శీను, అంబి రాకేష్, కొత్త రమేష్, సంజీవరెడ్డి, కిరణ్, డి.సురేందర్, బురికి రమేష్, సంపత్ రెడ్డి, శశాంక్, లింగారెడ్డి, కమలాకర్, సదయ్యులు ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాచర్ల విజయ కేతనం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22,(జనంసాక్షి):**
ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో గల రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ప్రభజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో బైపిసి విభాగంలో షేక్ అజ్మాతున్నిసా 1000 మార్కులకు గాను 974 మార్కులు, కల్లూరి పూజిత 962 మార్కులు, ఎంపిసి విభాగంలో యం. శ్రీహర్ష 968 మార్కులు, ఇ. రిషిత 965 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో కె తులసి ప్రసన్న 470 మార్కులకు గాను 424 మార్కులు, సిహెచ్ హర్షిత 422 మార్కులు, బైపిసి విభాగంలో యం. మధుహసిత 430 మార్కులు, యం. అక్షయ 415 మార్కులు, సిఈసి ద్వితియ సంవత్సరం విభాగంలో యం. రాఘవ 1000 మార్కులకు గాను 903 మార్కులు, పి. ఐశ్వర్య 878 మార్కులు, సిఈసి మొదటి సంవత్సరం విభాగంలో ఎల్. మానుష ప్రియా 500 మార్కులకు గాను 484 మార్కులు, పి. శ్రీవాణి 472 మార్కులు, ఈ. సౌమ్య 469 మార్కులు సాధించారు. అంతేకాకుండా ఇటీవల ఎన్‌టిఏ ప్రకటించిన ఐఐటి జేయూమేన్స్ ఫలితాలలో బానోత్ అశ్విత, ఎరుపుల బాలజీలు అడ్వాన్స్‌కు అర్హత సాధించారు. ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి. శైలజ, కళాశాల చైర్మన్ అయిత వెంకటేశ్వర్లు, సెక్రటరీ సిహెచ్. జయశ్రీ, డైరెక్టర్ ఏలూరి రాజయ్య, ఉపన్యాస బృందం అభినందించారు.






## రంగోత్సవంలో జాతీయ స్థాయి అవార్డులు పొందిన విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెలలో జరిగిన రంగోత్సవంలో జాతీయ స్థాయి అవార్డులతో పాటు 42 మంది విద్యార్థులు ఎంపికై ప్రభంజనం సృషించి మంగళవారం అవార్డులు సొంతం చేసుకున్నారు. రంగోత్సవంలో రాణించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ యండి లతీఫ్ గోల్డ్ మెడల్, స్విలర్ మెడల్, బొంజ్ మెడల్, శీల్డ్, మోమెంటో, ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించడం అభినందనీయం అన్నారు. విజ్ఞాన్ పాఠశాలలో విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలను అందిస్తున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో మొదటి బహుమతి ఏంజెల్ (8వ తరగతి) గూగుల్ అలెక్సా, ట్రోఫీ, రెండవ బహుమతి కౌశిక్ (3వ తరగతి)కు గిటార్, మ్యూజిక్ కిట్, ట్రోఫీ, మూడవ బహుమతి శ్రీవల్లి (8వ తరగతి)కు ఎక్సంట్రిక్ పెర్ఫార్మర్, ట్రోఫీ, సానియా (9వ తరగతి)కు బ్లెస్సీ, 8వ తరగతి ముజామ్మిల్, 9వ తరగతి రిత్విక్‌లకు పెర్ఫార్మన్స్ అవార్డు, ట్రోఫీలు, అద్వైత (1వ తరగతి)కు మల్టీకలర్ ఐసిడి రైటింగ్ ప్యాడ్, ట్రోఫీ, ఆరాధ్య (1వ తరగతి)కు స్పెక్టకూలర్ పెర్మార్మన్స్ అవార్డు, ట్రోఫీ, అలాగే 28 మంది విద్యార్థులకు ఇంటర్నేషనల్ మెడల్స్, 8 మంది విద్యార్థులకు కంసలేషన్ బహుమతులు, సర్ప్రైజ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ కుమార్, సంతోష్ కుమార్, డైరెక్టర్లు నయ్యిమా, అశ్రఫ్, హమీద, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 22,(జనంసాక్షి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వివిధ యూనిట్ల మంజూరికై దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం మండల అభివృద్ధి అధికారి సత్తయ్య ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలంలో గ్రామాల వారిగా మండల లెవెల్ కమిటీ ఆధ్వర్యంలో ధృవపత్రములు ఈనెల 21 నుండి 30వ తేది వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు సకాలంలో సరైన ధృవపత్రాలతో షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కార్యాలాయానికి హాజరుకావాలని ఎంపిడివో జి. సత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయం సిబ్బంది, యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సిబ్బంది పాల్గొని ఇంటర్వులు నిర్వహిస్తున్నారు.



## అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన మరియు గ్రాడ్యువేషన్ డే



**రుద్రంగి ఏప్రిల్ 22 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రుద్రంగి నాలుగవ అంగన్వాడి కేంద్రం మరియు గైది గుట్ట తండా ,చింతామణి తండా, మానాల 3 అంగన్వాడి కేంద్రాలలో అన్నప్రాసన మరియు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత పాల్గొని మామాట్లాడుతూ.. మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. మనిషి యొక్క మెదడు అభివృద్ధి 85 శాతం జరుగుతుంది అని ఈ మొదటి 1000 రోజులలో పిల్లల యొక్క బరువు ఎత్తు మరియు అభివృద్ధి మైలురాళ్లను పర్యవేక్షణ చేసినట్లయితే చిన్నతనంలో వచ్చే లోపాలను నివారించవచ్చు అని తెలియజేయడం జరిగింది.అంగన్వాడి కేంద్రంలో జరుగుతున్నటువంటి పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది .ఇందులో భాగంగా పిల్లల యొక్క ఐదు డెవలప్మెంట్ అనగా శారీరక అభివృద్ధి మానసిక ,భాషాభివృద్ధి సృజనాత్మకత సామాజిక అభివృద్ధిలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే కార్యక్రమాల ద్వారా జరుగుతాయని తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రంలో జరిగే ఆటపాటల విద్య ద్వారా పిల్లలకు ఎలాంటి ఒత్తిడి ప్రభావం ఉండదు అని తెలియజేయడం జరిగింది .ఇందులో భాగంగా పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, శారద అనసూయ, కవిత, సరిత, మంజుల ,నిర్మల, గంగామణి ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు మాధవి ,వందన మరియు తల్లులు పాల్గొన్నారు.

## బోధన్ గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**బోధన్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** బోధన్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు గ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువకులకు జాబ్ కార్డును రూపొందించడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఇప్పటికే వేలాది ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని మునుముందు సైతం మరిన్ని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేయడం జరుగుతుందన్నారు. అయితే యువతీ యువకులు మెరుగైన విద్యాబోధన చేసేందుకు గ్రంథాలయాలే వేదికగా మారుతాయి అనే విషయాన్ని గ్రహించి గ్రంథాలయాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. డిజిటల్ రీడింగ్ సైతం చేసే విధంగా గ్రంధాలయలలో ప్రత్యేక కంప్యూటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచినీటి వసతితో పాటు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందువల్ల యువతి యువకులు గ్రంధాలయలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఉన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రుద్రంగి ఏప్రిల్ 22 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం ఉమ్మడి మానాల పరిధిలోని గైదిగుట్ట తండా గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణం చేసుకుంటున్న ఇండ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి తదితరులు ఉన్నారు.

## పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంపు ఏర్పాటు

**గాంధారి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాల కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల నరాల బలహీనతతో బాధపడుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంపను నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులను వ్యాయామ పరీక్ష చేస్తూ డాక్టర్ సారిక, తల్లిదండ్రులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ వ్యాయామ పరీక్షను ప్రతిరోజు ఉదయం సాయంత్రం పిల్లలకు తల్లిదండ్రులు చేయించడం ద్వారా నరాల బలహీనత నుండి కోలుకొనే అవకాశాలు చాలా ఉన్నాయని ఆమె తెలిపారు. తదనంతరం గత నెల సర్వ శిక్ష అభియాన్, అలింకో, ఆధ్వర్యంలో జరిగిన నిర్ధారణ శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి అందజేశారు. ఈ సామాగ్రిని పిల్లలు వినియోగించి తమ తమ సామర్థ్యాలను పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, పెంటయ్య రిసోర్స్ పర్సన్ సాయన్న, తదితరులు పాల్గొన్నారు.





### చిరుతల రామాయణం కళా ప్రదర్శనకై

## కళాకారుల ముఖ్య సమావేశం



**వీణవంక ఏప్రిల్ 22(జనంసాక్షి):** వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకై కళాకారులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు.వీణవంక మండల కేంద్రంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కొరకు 25మంది కళాకారులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రాత్రి సమావేశమై,నాటక ప్రదర్శనకు కోసం పాత్రలు,సన్నివేశాలకి, గురువుల ఆధ్వర్యంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన చేయాలని, భక్తిశ్రద్ధలతో నెలరోజులు నేర్చుకున్న తర్వాత, జూన్ చివరి మాసంలో చిరుతల రామాయణం నాటిక ప్రదర్శన చేయాలని, కళాకారులు చర్చించుకున్నారు. ఈ సమావేశంలో రాయిశెట్టి శ్రీనివాస్,కొమురయ్య, దుర్గయ్య,తాళ్లపల్లి మహేందర్,బత్తిని నరేష్ గౌడ్,ముద్దెర శ్రీనివాస్,మల్లెత్తుల సదానందం,గణేష్,కుమార్,రాజు, బొమ్మశంకర్, తిరుపతి,దామోదర్, మహేందర్,దామోదర్,తిరుపతి,రాజు కళాకారులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుంకుమార్చన

**ఎడపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**



ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం శ్రీ ఆది శంకరాచార్య భగవాన్ నామ సంకీర్తన మండలి ఆధ్వర్యంలో సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదిశంకరాచార్య శిష్యబృందం ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని మంత్రోచ్చరణల మధ్య సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో సాంప్రదాయ చీరలు ధరించి రేణుక ఎల్లమ్మ ఆలయంకు చేరుకొని శ్రీ ఆది శంకరాచార్య భగవాన్ నిర్వాహకులు అందించిన కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు నటరాజ్ గౌడ్ మాట్లాడుతూ, అమ్మ దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందులో భాగంగా శ్రీ ఆదిశంకరాచార్య భగవాన్ నామ సంకీర్తన ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని స్పష్టం చేశారు. ఈ పూజ ద్వారా వారి కుటుంబాలలో సుఖ సంతోషాలు కలగడంతో పాటు గ్రామం సైతం అభివృద్ధి బాటలో పయనిస్తుందని నటరాజ్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, గౌడ సంఘం ఎడపల్లి గ్రామ అధ్యక్షులు నటరాజ్ గౌడ్, ప్రతినిధులు ఆర్ ఎల్లాగౌడ్, కేసరి నాగగౌడ్, కేసరి రమణ గౌడ్, మల్లాగౌడ్ తో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సులు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి):**భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మంగళవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి, బిక్నూర్ మండల రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025న ప్రారంభించడం జరిగిందని. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓలు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు.ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలుకు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓకు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్‌కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీలో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్‌తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వారసత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు ప్రొవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి బిక్నూర్ సదస్సులో మాట్లాడుతూ, రైతుల సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని, ఈ చట్టం ద్వారా రైతుల సమస్యలు తీర్చాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సదస్సులోఆయా మండల తహసీల్దార్లు,ఎంపీడీఓలు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## పంటలను పరిశీలించిన ఏవో

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22,(జనంసాక్షి):** మండలంలోని ఎర్ధండి గ్రామంలో మంగళవారం నాడు అగ్రికల్చర్ అధికారి రవళిక క్షేత్ర స్థాయిలో తిరుగుతూ, నష్టపోయిన రైతుల పంట వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నివేదికను తయారుచేసి పై అధికారులకు పంపిస్తామని ఇంకా ఎవరైనా రైతులు నమోదు చేసుకోకుంటే తమను సంప్రదించాలని తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ మహిళ నాయకురాలు లక్కడి నరసవ్వ, రైతులు ఉన్నారు.

## పిల్లలకు కంటి వైద్య పరీక్షలు

- చిన్నపిల్లల దృష్టిలో పాలను గుర్తిస్తాం



**గాంధారి, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** మండలం సోమ్లానాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 6సం.రాల లోపు పిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్, ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ గౌతమి, మాట్లాడుతూ.. పిల్లల్లో దృష్టిలో పాలను గుర్తించే కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలలో కంటిచూపు సమస్యలు ఉన్నవారిని సరోజినీ దేవి, కంటి ఆస్పత్రికి సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, తదితరులు ఉన్నారు.

## బడిబాట పోస్టర్ ఆవిష్కరణ

**మల్లాపూర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** మండలంలోని ఎంపీపీస్ వేంపల్లిలో బడిబాట పోస్టర్ను అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ పడాల మానస మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యలభిస్తుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పాఠఅంశాలను నేర్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరిబాబు, గ్రామ అభివృద్ధి ఛైర్మెన్ నూనె వంశీ, మాజీ ఎంపిటిసిలు రాజేందర్, బిట్ల నరేష్ మాజీ పాఠశాల ఛైర్మన్లు వేముల నరేష్ ,రొడ్డరాజు,ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి




**హుజూరాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని హుజూరాబాద్ డిఈ బిచ్చ కోరారు. మంగళవారం హుజూరాబాద్ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో కస్టమర్ సర్వీస్ క్యాంప్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిచ్చ మాట్లాడుతూ... బిల్లింగ్ సమస్యలు, సేవల ఫిర్యాదులు, బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలు, భారత్ ఫైబర్, మొబైల్స్, లీజ్ సర్క్యూట్లు, ఎంటర్ప్రైజ్ బిజినెస్ సొల్యూషన్స్, ఇంటర్నెట్, 4జీప్లాన్ ప్రణాళికలు తదితర సేవలను వివరించారు. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ కేబుల్ సేవలను అందిస్తోందని, అన్లిమిటెడ్ డాటా, వాయిస్ కాల్స్తో సహా ఇండియా మొత్తం మాట్లాడే అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇంజనీరులు విజయచందర్, సంతోష్, నవీన్బాబు, ఏవో ఉమేందర్, జూనియర్ టెలికాం ఆఫీసర్లు కిషన్, విష్ణు, ఉద్యోగుల జవ్వాజి రాజు, శ్రీనివాస్, వెంకటేష్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సమావేశం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్ లక్కడి నరసవ్వ ఆధ్వర్యంలో మంగళవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామానికి మంజూరైన ఇండ్ల లో అర్హుల జాబితానుపై అధికారులకు పంపిస్తున్నామని, అధికారులు లబ్ధిదారులను ఎంపికచేసి, తుది జాబితాను ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బట్టు రమేష్, చిలుకూరి రాజన్న, గురిజల శారద, బసెట్టి నడిపి రెడ్డి కార్యదర్శి మనోజ్ కుమార్, జిపి సిబ్బంది నీరటి రతన్, సేరా గంగాధర్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ముంతాజ్ బేగంకు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన ఎర్రం ఈశ్వర్ మానవతా దృక్పథంతో స్పందించి 14 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ వేసవికాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో నిల్వలు లేకపోవడంతో వివిధ చికిత్సల నిమిత్తమై వచ్చిన వారికి రక్తం దొరకడం లేదని అలాంటి వారికి రక్తాన్ని అందజేయాల్సిన ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. రక్తదానం వలన ఎలాంటి బలహీనతలు ఏర్పడవని, అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.రక్తదాత ఎర్రం ఈశ్వర్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో మంథని ప్రభుత్వ బాలికల కళాశాల హవా

- 465 మార్కులతో జిల్లా మొదటి స్థానం



**మంథని, (జనంసాక్షి):** ఇంటర్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. మొదటి సంవత్సరం ఏంపీసీ విభాగంలో గుండోజు శ్రీజ 470 మార్కులకుగాను 465 సాధించి ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా హారిక శ్రీ 453/470, పెండ్యాల శ్రీనిధి, సిరి చందనలు 449/470, అక్షయ మహాలక్ష్మి 449/470 మార్కులు, బై పి సి లో సుధేష్ణ 394/440 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో సి ఈ సి లో కోడెల అపర్ణ 903/1000, ఏం పీ సి లో శ్రీజ 886/1000 , బై పిసి లో హరిణి 837/1000 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పూలబోకెలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులు పలితాలు సాధించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బొల్లవరం శ్రీధర్ రావు, రావుల తిరుమల్, హనుమండ్ల నగేష్, గడ్డం మౌనిక , సిబ్బంది కుక్కల రాజన్న, అనసూయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ ను బద్నాం చేయడం సిగ్గుచేటు

- దమ్ముంటే సిబిఐ విచారణ చేపట్టాలి
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్



**బోధన్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** నయా పైసా ఆశించకుండా బోధన్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న బోధన్ మున్సిపల్ కమిషనర్ ను కొంతమంది పనిగట్టుకొని బద్నాం చేయడం సిగ్గుచేటని బోధన పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ మున్సిపాలిటీలోని డంపు యార్డులో అక్రమాలు జరిగాయని అందులో మున్సిపల్ కమిషనర్ ప్రమేయం ఉందంటూ కొన్ని యూట్యూబ్ ఛానల్స్, కొన్ని పత్రికలు రాయడం ఇందులో కమిషనర్కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోధన్ పట్టణ అధ్యక్షులు గాండ్ల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, డంప్ యార్డ్ కి మున్సిపల్ కమిషనర్కు ఎలాంటి సంబంధం లేకున్నా కొందరు దురుద్దేశంతో అధికారులపై అబండాలు వేయడం సరికాదని అన్నారు. అదేవిధంగా ఆంచన్ పల్లి డంప్ యార్డ్ కాంట్రాక్టర్ కి సిడిఎంఏ ద్వారా దాదాపుగా 70 లక్షలు రూపాయలు తన అకౌంట్లో జమచేయడం జరిగింది దానికి మున్సిపల్ కమిషనర్ను బాధ్యులు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. క్లోరిన్ బ్లీచింగ్, వాటర్ పైప్ లైన్తో పాటు ఇతర అనేక రకాలుగా అక్రమాలు జరిగినా స్థానిక ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇకనైనా మున్సిపాలిటీ అక్రమాల మీద సీబీఐ, ప్రత్యేక ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టాలని గాండ్ల రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రజాక్, నాయకులు బెంజర్ గంగారాం, అశ్వక్, రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్, ఎన్నారై అహమ్మద్, శ్రీనివాస్ రావు, మేడి రవి తదితరులు పాల్గొన్నారు.

## జొన్న రైతులకు ప్రభుత్వం బాసట

- ఎకరాకు 14క్వింటాళ్ల జొన్న సేకరణ




**పిట్లం,ఏప్రిల్22,(జనంసాక్షి):** రైతులు కష్టపడి సాగు చేసిన జొన్న పంట కొనుగోలు విషయంలో ఇదివరకు ప్రభుత్వాలు నిబంధనలు విధించడంతో రైతులు నష్ట పోవాల్సిన పరిస్థితి నెలకొనేది.ఇదివరకు జొన్నలు ఎకరాకు8.65 క్వింటాల్ తీసుకునేవారు అని,ఈ కొనుగోళ్లను 14క్వింటాళ్లకు పెంచాలని, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేయగా,ఎమ్మెల్యే కృషి ఫలితంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవో విడుదల చేసినందుకు మంగళవారం మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి,హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగే హన్మండ్లు,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,డైరెక్టర్లు గంగ ప్రవీణ్,నజీర్,కాంగ్రెస్ నాయకులు సూరత్ రెడ్డి,ఇమ్రోజ్,అశోక్,మెయిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



**జమ్మికుంట, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లాలోని ఇల్లందకుంట మండలం, గ్రామం లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము 2025 శ్రీరామనవమి జాతర బ్రహ్మోత్సవాల హుండిల లెక్కింపు మంగళవారం రోజున ఉదయం 09-00లకు లెక్కింపు జరుగగా రూ 20,69,829/-లు ఆదాయం రాగా, 12 గ్రా.ల మిశ్రమ 2, 305 . 2 3 5 225 యూఎస్ డాలర్స్, 15 అరబ్ దిరామ్స్, 1 కువైట్ దినార్, 5 చైనీస్ యు ఆన్1000 జపాన్ యేన్స్ వచ్చాయని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు.హుండీ లెక్కింపు ద్వారా గత సం.రం కంటే ఈ సం.రం రూ.2,94,257/- లు ఎక్కువ ఆదాయం సమకూరిందన్నారు.ఈ హుండీ లెక్కింపు పి.సత్యనారాయణ పరిశీలకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ డివిజన్ వారి పర్యవేక్షణలో కె సుధాకర్ కార్యనిర్వహణాధికారి, రేనోవేషన్ కమిటి చైర్మెన్ ఇంగిలే రామారావు, ఆలయ కమిటి సభ్యుల రవి కిరణ్, గోపాల్ రెడ్డి, మల్లేష్, కిషన్ రెడ్డి, పరమేశ్వర్, లావణ్య, శ్రీనివాస్, చిరంజీవి, రామ్ రెడ్డి ,నాగరాజు, మధుకర్ రెడ్డి, నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి, రాజేందర్ ఆధ్వర్యంలో జరిగినదన్నారు. ఈ హుండీ లెక్కింపులోఆలయ అర్చకులు, సిబ్బంది, మడిపల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరీ సేవ సమితి సభ్యులుజమ్మికుంట వారు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంగా ఉంటేనే ఏదైనా సాధిస్తారు



మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి

**రామగుండం, (జనంసాక్షి):** విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యాంగా ఉంటేనే ఎంతటి లక్ష్యాన్నైనా సాధిస్తారని మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఒకటవ డివిజన్ పరిది. అబాది రామగుండంలోని ప్రభుత్వ పాఠశాలలో.ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ వారి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం కోసం శాఖహార పదార్థాలు తినటం అలవాటు చేసుకోవాలని. నిత్యం యోగ తప్పకుండ చేయాలనీ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు నిర్మల.యోగ శిక్షకురాలు హసీనా.సబార్డినేటర్ నారాయణ. ఇంచార్జి హెచ్ఎం వెంకట రెడ్డి.రాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాని. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు




**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి విద్యార్థుల పాటలు విన్యాసాలు ఉపన్యాసాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు అందించిన విద్య గురించి విద్యార్థులు చక్కగా వినిపించారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ సంతుపట్ల అంజి రెడ్డి, డాక్టర్ చింతోజీ రాజారాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేలుముల ప్రభాకర్ రెడ్డి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**మంథని, (జనంసాక్షి):** మంథని నియోజక వర్గం పరిధిలోని పాలకుర్తి మండలంలోని కన్నాల, రణాపూర్ గౌడ కులస్తులు మంగళవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గౌడ కులస్థులు ఎన్టీపీసీ సోలార్ ప్లాంట్లో రాణాపూర్, కన్నాల గ్రామ గౌడ కులస్థుల ఈత చెట్లు కోల్పోయినందుకు నష్టపరిహారంగా రాణాపూర్ గ్రామానికి 5,10,000/- (ఐదు లక్షల పది వేల) రూపాయలు , కన్నాల గ్రామానికి 4,50,000/- (నాలుగు లక్షల యాభై వేల) రూపాయలు ఇప్పించినందుకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిదంగా మంత్రి శ్రీధర్ బాబు కి, జిల్లా కలెక్టర్ కొయ్య శ్రీ హర్ష కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి సూర్య సమ్మయ్య , కొండ్ర శంకర్, గౌడ సంఘం అధ్యక్షులు సముద్రల కానుకయ్య, మాజీ ఉప సర్పంచ్ బాలాగోని కుమార్ గౌడ్, కంకటి రవి గౌడ్, పురెళ్ల చందు గౌడ్, పరుశురాం గౌడ్,నేరాళ్ల శ్రీనివాస్ గౌడ్,బుర్ర రాజ్ గౌడ్, చంద్రయ్య గౌడ్,రమేష్, సముద్రాల మొండి గౌడ్, నాగుల శంకరయ్య, నాగుల సంజీవ్, గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**బోధన్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** బోధన్ పట్టణంలోని పలువార్డులలో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇందిరమ్మ లబ్ధిదారులను పరిశీలించారు. ఈ మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులుగా ఎంపికైన వారి ఇండ్లను పరిశీలించడంతో పాటు నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి నిర్మాణంకు ఐదు లక్షల రూపాయలను ఇవ్వడం జరిగిందని అందువల్ల ఇండ్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నూతన ఇంటిని నిర్మించుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే వెంట బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహశీల్దార్ విఠల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బైపీసీలో 991 మార్కులు సాధించిన హర్షిత



**మంథని,(జనంసాక్షి):** పెద్దపెల్లి జిల్లాలోని రాఘవపూర్‌లో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, మంథనిలో సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విద్యార్థిని నల్ల హర్షితకు 991 మార్కులు పొందింది. రామగిరి మండలం పన్నూరు గ్రామ పద్మశాలి కుటుంబానికి చెందిన నల్ల శ్రీనివాస్-రజిత పెద్దకూతురు నల్ల హర్షిత ఇంటర్మీడియట్ బైపిసిలో 991 మార్కులు పొందటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం హర్షిత ఎంబిబిఎస్‌లో సీటు పొంది డాక్టర్ అవ్వాలని కోరికతో నీట్ పరీక్షకు కరీంనగర్‌లో కోచింగ్ తీసుకుంటున్నారు. ఇదే పట్టుదలతో నీట్ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి మంచి కాలేజీలో సీటు పొంది వైద్య విద్యనభ్యసించి ప్రజలకు వైద్య సేవ చేయాలని ఆకాంక్షిస్తూ పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొలిపాక సారయ్య, వర్షితను అభినందించారు.

## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ




**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ బిఆర్ ఎస్ రజతోత్సవ సభకు మండలం నుండి వేలాదిమంది తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ పాలన ప్రతి రైతు యువతీ యువకులు మహిళలు గుర్తు చేసుకుంటున్నారు, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు విరక్తి కలిగింది మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ పాలన అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నల్ల నరసయ్య, మాజీ మండల కో ఆప్షన్ ఎండి అన్వర్, మాజీ వార్డు సభ్యులు పల్లె సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మే డే వారోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు మండల అధ్యక్షుడు గీస బిక్షపతి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో మే ఒకటి నుంచి జరిగే వారోత్సవాలను జయప్రదం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు పాటిస్తున్నాయని, కార్మికుల లోకం ఒక్కటై వాటిని ప్రతిఘటించాలన్నారు.ఈ కార్యక్రమంలో బడుగు బిక్షపతి, శీలం లచ్చయ్య, రమేష్, మల్లయ్య, పోచయ్య మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

## మొర్రాయిపల్లె గ్రామంలో రైతు పొలం బాట




**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం మొర్రాయిపలే గ్రామంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఈ విష్ణుతేజ ఆధ్వర్యంలో, విద్యుత్ శాఖ రైతు పొలంబాట విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు అవగాహన సదస్సు సందర్భంగా మాట్లాడుతూ రైతులు పొలాల వద్ద సర్వీస్ వైర్లను పాతవి తొలగించుకోవాలి ఇలాంటి డ్యామేజ్ లేకుండా చూసుకోవాలి దానివలన మోటర్లు కాలిపోయే ప్రమాదం జరగొచ్చు రైతు కూడా ప్రమాదం జరగొచ్చు వెంటనే సెస్ సిబ్బందికి సమాచారం అందించి రిపేర్ చేయించుకోవాలి సరైన సమయానికి కరెంటు బిల్లు చెల్లించి బకాయి లేకుండా చూసుకోవాలి సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మల్లాపూర్ ఏప్రిల్22(జనంసాక్షి):** మండలంలోని సాతారం, చిట్టాపూర్, ముత్యంపేట, మొగిలిపేట, సిరిపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్ పర్సన్ అంతడపుల పుష్పలత మరియు వైస్ ఛైర్మన్ నారాయణ రెడ్డి కలిసి మంగళవారం ప్రారబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి A గ్రేడ్ రకం 2320/- కామన్ గ్రేడ్ రకం 2300/- మద్దతుధర పొందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు రవాణా చేసి రైతులకు మద్దతుధర అందేవిధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీర్ సింగ్, ఏ.పి.యం. దేవరాజ్, సి.సి.లు. రమేష్, లక్ష్మీరాజం, రాజు, స్రవంతి వి.ఓ.ఏ. లు, కొనుగోలు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి దగ్ధమైన ఇల్లులకు ప్రభుత్వం భరోసా

- ఇందిరమ్మ ఇల్లు మంజూరుకి ఎమ్మెల్యే హామీ



**కథలాపూర్, ఏప్రిల్ 22, (జనంసాక్షి):** కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో కొద్దీ రోజుల క్రితం జరిగిన ఇండ్లుకు షార్ట్ సర్క్యూట్ ద్వారా గ్యాస్ సిలిండర్ పేలి రెండు ఇల్లులు కాలిపోయి ధ్వంసమై కూలిపోయిన విషయం తెలిసిన విశయం.దీని ప్రభావం మూడు కుటుంబాలపై పడ్డది వారి విలువైన సర్టిఫికెట్లు కాలిపోవడం జరిగింది.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసరాలు సిరికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన అందజేయడం జరిగింది. అలాగే సుద్దాల బుచ్చిరాజు W/O నర్సయ్య సుద్దాల మల్లమ్మ W/O రాజనర్సు సుద్దాల రత్న D/K రాజం ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన విన్నవించగా ఎమ్మెల్యే మంజూరు కొరకు హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఏఎంసి. డైరెక్టర్ ఎండి హాఫీజ్, గ్రామ శాఖ అధ్యక్షులు మ్యాదరవేణి రాజు , మాజీ సర్పంచ్ దూలూరి శ్రీధర్ ముంజ జలంధర్ గౌడ్ శంకర్ గౌడ్ ఎండి రేహాన్ , దోప్పల రాజు ప్రణయ్ మారిశెట్టి మల్లేష్ , క్రాంతి జలంధర్ రాజేందర్ రవి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



## వృద్ధురాలి ఆకలి తీర్చి మానవత్వం చాటుకున్న సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్

**హుజూరాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** హుజూరాబాద్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న ఓ వృద్ధురాలికి సామాజిక కార్యకర్తల నలుబాల వేణుగోపాల్ ఆహారం, మంచినీరు అందించి ఆకలితీర్చి మానవత్వం చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి...గత ఐదు రోజులుగా పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిసర ప్రాంతంలో ఒంటరిగా దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్న వృద్ధురాలిని మంగళవారం నలుబాల వేణుగోపాల్ గమనించి చేరదీసి ఆహారం, మంచినీటిని అందించాడు. ఆమె వివరాలు తెలుసుకోగా జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పూలవేని సారమ్మ అని చెప్పినట్లు వేణుగోపాల్ తెలిపారు. సమాచారాన్ని ఐసిడియస్, పోలీస్ అధికారులకు తెలియజేయగా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని వృద్ధురాలిని వృద్ధాశ్రమానికి తరలించారు. వృద్ధురాలి పూర్తి వివరాలు తెలుసుకొని తమ కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంకంటి రవీందర్, ఆదిమూలం అజయ్కుమార్, నాగరాజులు ఉన్నారు.

# ప్రధానోపాధ్యాయులతో బోధన్ సబ్ కలెక్టర్ సమీక్షా





**బోధన్, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం అర్బన్, రూరల్ లోని తెలుగు, ఉర్దూ మాధ్యమాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో బోధన్ ఉపవిద్యా శాఖ అధికారి సమావేశపు హాలులో మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ నెలలో నిర్వహించిన బేస్ లైన్ పరీక్ష ఫలితాలు, అక్టోబర్ నెలలో నిర్వహించినటువంటి మిడ్ లైన్ పరీక్ష ఫలితాలు మరియు మార్చిలో నిర్వహించినటువంటి ఎండ్ లైన్ పరీక్షలోని వచ్చిన ఫలితాల వివరాలను ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. కాంప్లెక్స్ వారీగా విద్యార్థులలో ఉత్తమ సామర్థ్యాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సన్మానించడం జరిగింది. పెంటాకుర్ద్ కాంప్లెక్స్ పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల మావంది కలన్ ప్రధానోపాధ్యాయుడు సంజీవ్, బాయ్స్ శక్కర్ నగర్ కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీ ఎస్ పాండుఫారం ప్రధానోపాధ్యాయులు హైమదీ బేగం, జెసి కాంప్లెక్స్ లోని జిపిఎస్ క్రిస్టియన్ కాలనీ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, బిటీ నగర్ కాంప్లెక్స్ లోని జిపిఎస్ రంగర్ గల్లీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూరినస్సా, ఆమ్దాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని డిఎన్టి బెల్లాల్ ప్రధానో పాధ్యాయులు శిరీష, కల్దుర్కి కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీ యుపిఎస్ మామంది కుర్దు ప్రధానోపాధ్యాయులు వెంకటరమణలను బోధన్ సబ్ కలెక్టర్ సన్మానించారు. 30 శాతము కంటే తక్కువ సామర్థ్యాలు సాధించిన విద్యార్థులు ఉన్న పాఠశాలల మీద కాంప్లెక్స్ ప్రాధాన్య ఉపాధ్యాయులు వచ్చే విద్యా సంవత్సరంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వేసవి సెలవులలో ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రత్నాకర్, ఆరిఫుద్దీన్, స్వరూప, సీఆర్పీలు విజయ్, యూసుఫ్, బాబు, విజయ, రేఖ, శివానంద్, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు..

# తండ్రి జ్ఞాపకార్థం క్రీడా దుస్తుల పంపిణీ

## పంపిణీ చేసిన లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథరెడ్డి

**చిగురుమామిడి, ఏప్రిల్ 22(జనం సాక్షి)** చిగురుమామిడి మండలం అరకాలపల్లి, గునుకులపల్లి గ్రామాలకు చెందిన 22 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులను అరకాలపల్లికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఇటీవల మరణించగా ఆయన జ్ఞాపకార్థము వారి కుమారుడు చిట్యాల తిరుమలరెడ్డి అందించిన క్రీడా దుస్తులను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలోను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి తో పాటు క్రీడా దుస్తులను అందిస్తూ సహాయ సహకారాలు అందించామని తెలిపారు. యువకులు క్రీడలలో రాణిస్తూ



గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గునుకులపల్లి, అరకాలపల్లి క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫెయిల్ అయ్యానని మనస్థాపంతో విద్యార్థి అదృశ్యం

### కేసు నమోదు చేసిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)** ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చిన క్రమంలో మంగళవారము వేములవాడలోని బద్ది పోచమ్మ వీధికి చెందిన తుమ్మనపల్లి ఈశ్వర్ 2 సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపనతో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరాజాం తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు లోని శ్రీ గాయత్రి కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న అతను మంగళవారం పరీక్షా ఫలితాలు రావడంతో అతడు ఇంటి నుండి ఉదయం వెళ్లి సాయంత్రం వరకు కూడ రాకపోవడంతో అబ్బాయి తల్లి తుమ్మనపల్లి భాగ్యలక్ష్మి సాయంత్రం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# యాదవులు రాజకీయంగా ఎదగాలి..

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కుక్క దేవేందర్ యాదవ్..

**గంభీరావుపేట ఏప్రిల్ 22 (జనంసాక్షి)** యాదవులు రాజకీయంగా ఎదగాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ తెలిపారు, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామనికి చెందిన దేవేందర్ యాదవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవలఎన్నిక కాగా మండల యాదవ సంఘం నాయకులు వారిని కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ, యాదవులు ఐక్యతతో ఉండాలని హక్కుల కోసం పోరాటం చేయాలని రాజకీయంగా ఎదగాలని ప్రతి గ్రామంలో యాదవులను ఐక్యతగా చేస్తానని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో యాదవులు సత్తా చాటాలని సంఘటితంగా పోరాటం చేయాలని అన్నారు. వారి డిమాండ్స్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 16% ఉన్న యాదవులకు చైర్మన్ డైరెక్టర్ల నియమించి ప్రతి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలి. గొర్ల మేకల రాష్ట్ర ఫెడరేషన్కు చైర్మన్ డైరెక్టర్ నియమించాలి. యాదవులకు ఒక మంత్రి పదవి మూడు ఎమ్మెల్సీ ఇవ్వాలి. కోకాపేటలోని యాదవ భవనం వెంటనే ప్రారంభించాలి. గొర్ల కాపరులకు జీవో నెంబర్ 559 మరియు 1016 ప్రకారం ప్రతి గ్రామంలో ఐదు నుంచి పది ఎకరాలు బంజర భూమి కేటాయించాలి. రాష్ట్రపాల డైరీ చైర్మన్ మరియు డైరెక్టర్లను యాదవులని నియమించాలి. 50 సంవత్సరాలు దాటిన గొర్ల కాపర్లకు ప్రతినెల 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాలి. రాబోయే 2020 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలను సంప్రదించి 15 ఎమ్మెల్యేలు 3ఎంపీలను గెలిచి చట్టసభలను పంపిన కార్యచరణ చేపట్టడం. తెలంగాణ రాష్ట్రంలో యాదవ ఒగ్గు కళాకారులకు ప్రతి నెల 10 వేలు పించన్ ఇవ్వాలి. రాష్ట్రంలోని కొమరవెల్లి మల్లన్న ఐనవోలు మల్లన్న, ఓదెల మల్లన్న దేవస్థానాలకు యాదవులనే చైర్మన్గా నియమించాలి. యాదవ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యాదవ యువతి యువకులకు శిక్షణ ఇచ్చి వాళ్ళ డైరీలు గొర్ల మేకల ఫామ్స్ ను మాంసం ఎగుమతి దిగుమతి చిన్న పరిశ్రమల బిజినెస్ లు పెట్టుకునేలా ప్రోత్సహించాలి. యాదవులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చాలి.ఈ కార్యక్రమంలో యాదవ్ నాయకులు చెవుల మల్లేశం అగ్గతి రాజు శ్రావణ్ యాదవ్ కృష్ణ కాంత్ వెంకట్ యాదవ్ మహేష్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ రవి యాదవ్ మల్లేశం యాదవ్ నాగరాజు యాదవ్.ఎలుక రాజు.మల్లేశం. అన్వేష్.కృష్ణమూర్తి. తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆయుర్వేదిక్ మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రాజు, కోటేశ్వర్, సలాం, బాలచందర్, హామీ, జ్యోతి,శిరోమణి, శ్రీలత, స్వరూప, వైద్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయసాయి విద్యార్థుల విజయకేతనం

**బోధన్ ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితా లలో శ్రీ విజయసాయి విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ భాగంలో డి నితిన్ 468, బైపిసి విభాగంలో కే అభిరాం 413, సీసీ విభాగంలో షాహిస్తా బేగం 448, ఒకేషనల్ లో ఫరేహా తజ్మీన్ 430 మార్కులు సాధించగా సెకండ్ ఇయర్ ఫలితాలలో ఎంపీసీ భాగంలో ఎం హెూమ 982 మహేందర్ 973, బైపీసీ విభాగంలో టి ప్రణీత్ గౌడ్ 946 మార్కులు సాధించడం జరిగింది. ఈ మేరకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.

## పోషక పక్షం పై అవగాహన సదస్సు..

**పోషణ పక్షం సందర్భంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటుస్టాల్స్ ను సందర్శించిన సిడిపీఓ ఉమారని..**





**గంభీరావుపేట ఏప్రిల్ 22 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో కేజీ టు పీజీ ఆవరణలో ఉన్నటు వంటి ఒకటో రెండో అంగన్వాడి సెంటర్లో పోషకపక్షం పై సిడిపిఓ ఉమారాణి ఆధ్వర్యంలో ప్రజలందరూ ముఖ్యంగా స్త్రీలు బాలింతలు శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధిగా పోశకాహారం తీసుకోవాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాహారంపై నిర్లక్ష్యం వహించవద్దని సిడిపిఓ ఉమారాణి అన్నారు. పోషణ పక్షం సందర్భంగా మండల స్థాయి అంగన్వాడిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిడిపిఓ ఉమా రాణి పాల్గొని పౌష్టికా ఆహారానికి సంబంధించిన స్టాల్స్ ను పరిశీలించి చిన్న పిల్లలకు పలు రకాల పౌష్టికార స్వీట్లను ప్రదర్శించి గర్భిణీలకు శ్రీమంతాలు చేసి అన్న ప్రసన్న స్వయంగా ఆమెనే తినిపించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బిడ్డ పుట్టినప్పటి నుంచి జీవితాంతం వరకు పోషణ ఆహారం తీసుకోవడం ప్రతి ఒక్కరికి అవసరమ న్నారు. చిరుదాన్యాలతో సమతుల ఆహారం లభిస్తుందని స్పష్టం చేశారు.గర్భిణీ స్త్రీలు పోషణ ఆహారం తీసుకుంటేనే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని తెలిపారు.అలాగే పాప పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని పేర్కొన్నారు. కనీసం రెండేళ్ల వరకు పిల్లలకు పాలు ఇవ్వాలని చెప్పారు.బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికారాన్ని అందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం పెంపొందించడానికి ఆకుకూరలు పల్లీలు నువ్వులు బెల్లం వస్తువులు వివిధ రకాల చిరుధాన్యాలు తీసుకోవడం ప్రతి ఒక్కరికి అవసరమన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ మల్లన్న స్వామిల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మల్లాపూర్, ఏప్రిల్ 22 (జనంసాక్షి):** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లన్న స్వామి నాగవేల్లి కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కల్వకుంట్ల కుమార్ ను శ్రీ కృష్ణ యాదవ సంఘము ఆధ్వర్యంలో ఒగ్గు పూజరుల డోలు దెబ్బ,జగ్గూ చప్పుళ్ళు, స్వామి వారి బండారితో స్వాగతం పలికిన అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాఘవపేట మరియు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఆ మల్లన్న స్వామి చల్లగా చూడాలని,సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని కోరుకున్నారు. అలాగే రేగుంట గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే ను నాయకులను సాలువలతో యాదవ సంఘ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దేవాదాయ కమిటీ సభ్యులు,నాయకులు ప్రజాప్రతినిధులు విడిసి సభ్యులు పాల్గొన్నారు.

## కాలని ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడిగా చంద్రమౌళి



యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 22 (జనంసాక్షి) : పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం రాత్రి భవానీ గార్డెన్ లో జరిగాయి. పోటాపోటిగా జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి పై అధ్యక్షుడిగా అమ్మ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా గూడెల్లి తిరుపతి, కోశాధికారిగా నిమ్మల కుమార్ గెలుపొందడం జరిగింది. ఎన్నికల్లో భాగంగా జిల్లా కమిటీ పర్యవేక్షణలో సుమారు 70 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇట్టి ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారితోపాటు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ ఏర్పడి 25వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా ఈ సభను గొప్పగా నిర్వహించుకోవడానికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి లక్షలాదిగా వారికి వారే సొంతంగా వారికి వారే సొంతంగా ప్రజలు తరలి రావడానికి ఉన్నారన్నారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు ఇన్చార్జిలను, వాహనాల వారిగా కూడా ఏర్పాటు చేయడం జరిగిందనీ, పెద్ద ఎత్తున గ్రామాల నుండి ఉత్సాహంగా సభకు వెళ్లడానికి ప్రతి ఒక్కరూ సిద్ధమవుతున్నారన్నారు.నాయకులు,కార్యకర్తలు,ప్రజలు వారికి వారే ఉత్సాహంతో రజతో సభకు వెళ్లడానికి ముందుకు వస్తున్నారనీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందూరు పాఠశాలలో జాబ్ మేళా

**బోధన్, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని ఇందూరు మోడల్ పాఠశాలలో ఇందూరు పాఠశాల యాజమాన్యం కొడాలి కిషోర్, ఇందూరు ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్ ల ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ మేళాను నిర్వహించారు. ఇందూరు ఎంబీఏ కళాశాలలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీయువకులు నుండి అనూహ్య స్పందన లభించింది. టాస్క్ నిర్వాహకులు హనుమంతు ఆధ్వర్యంలో యాక్సిస్ బ్యాంకు, హెచ్ డిఎఫ్ సీ బ్యాంకులకు సంబంధించిన ప్రతినిధులు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ జాబ్ మేళకు వివిధ కళాశాల నుండి 200 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 17 మందిని ఎంపిక చేయడం జరిగిందని కళాశాల యాజమాన్యం కొడాలి కిషోర్ వివరించారు. కాగా బోధన్ పట్టణంలో ప్రైవేటు పాఠశాల ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించడం ఇదే ప్రథమం. ఇందుకు కృషి చేసిన ఇందూరు మోడల్ పాఠశాల కొడాలి కిషోర్ ను యువతి యువకులు అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిపై ఉచితంగా వైద్య పరీక్షలు



**గంభీరావుపేట ఏప్రిల్ 22 (జనం సాక్షి):** మండల కేంద్రంలో ని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు మంగళవారం రోజున క్షయ, వ్యాధి గ్రస్తుల కుటుంబ సభ్యులకు సి.వై టిబి స్కిన్ పరీక్షలు జిల్లాలో మొదటిసారిగా లింగన్నపేట్, గంభీరావుపెట్ ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ పరీక్ష లేటెంట్ టీబీ ఇన్ఫెక్షన్ కొరకు ఉపయోగపడుతుందని, ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వారికి ఉచితంగా 3 నెలలు పాటు టిబి ప్రివెంట్ థెరఫీ మందులు ఇస్తా మన్నారు, కావున టీబీ అనుమానితులు ఈ పరీక్ష చేయించుకోవడం వలన టిబి వ్యాధి బారిన పడకుండాక్షయ వ్యాధి అరికట్టవచ్చిని మండల వైద్యధికారి డా. వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమేష్, టిబి నోడల్ పర్సన్ అమరావతి, సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ కె.నాగరాజు, ల్యాబ్ టెక్నషియన్ వెంకటేష్, సతీష్, ఆశలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)** ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలో 48 శాతం, రెండవ సంవత్సరంలో 66% ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ రెండో సంవత్సరంలో ఎం. అభిలాష్( 973), బైపసీ సెకండియర్ లో జి.జశ్వంత్ కుమార్( 968), ఎంపీసీ ఫస్టియర్ లో జి.రిశాంత్ కుమార్ (446/470), బైపీసీ మొదటి సంవత్సరంలో బి. శ్రీకాంత్ ( 418/440) మార్కులు సాధించి సత్తా చాటారు. ఉత్తమ పలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ అభినందించారు.

# రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ల నియామకం






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ లను నియమించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు. సోమవారం మరియు మంగళవారం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో జిల్లాలోని అన్ని, ప్రభుత్వ పాఠశాలల డిఎన్టి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ పాఠశాల లోని 807 ప్రధానోపాధ్యాయులు మరియు 553 చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లకు రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటికి ప్రారంభ దశలోనే అణిచివేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. స్టూడెంట్ లాగా కాకుండా మన పిల్లలుగా భావించాలని, పిల్లలలో మనం నమ్మకం అనేది కల్పించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలను చూసి వేరే జిల్లా వారు కూడా మన జిల్లాను ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలపడం జరిగింది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలకు 7 విడతల వారీగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. దాదాపు మొత్తం 2013 మంది ఈ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. అదనపు సుపరిండెంట్ ఆఫ్ పోలీస్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ పిల్లలపై అసభ్యకరమైన సంఘటన జరిగిన ఎడల ఆ పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పు చేసిన వారిపై కేసు లు నమోదు చేయించాలని తెలపడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గా మీ బాధ్యతలు పిల్లల పట్ల నిర్వహించాలని చెప్పడం జరిగింది.పోక్సో కేసులు జరిగినప్పుడు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి భవిష్యత్తును ప్రభావితం చేసే అంశాలను వివరించారు. ఈ రకమైన కేసులలో తల్లిదండ్రులు మరియు టీచర్ల బాధ్యతలను కూడా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, స్వర్ణలత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కామారెడ్డి సుకన్య ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డేవిడ్ రాజ్ హైదరాబాద్ బాల సదన్ సిబ్బంది హాజరు కావడం జరిగింది.






## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల విద్యార్థులు రైతు బిడ్డలు

**గాంధారి, ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
ఇంటర్మీడియట్ లో మెరుగైన పరీక్ష ఫలితాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధారి మండలం కేంద్రంలో మార్చి 2025 తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఉత్తీర్ణత శాతం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగు పరచుకుంది, నలుగురు విద్యార్థులు ఎంపీసీ, ఇంగ్లీష్ మీడియం గోతి అశోక్, 953/1000, ప్రథమ స్థానం సాధించాడు. ఎంపీసీ మంజ రమేష్, 907/1000, బైపిసి సిందే శివాని,907/1000, వీరిద్దరూ ద్వితీయ స్థానం ఇంగ్లీష్ మీడియం. కమ్మరి నవ్య 900/1000 ,ఎంపీటీసీ తృతీయ స్థానం ఇంగ్లీష్ మీడియం, సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగాధర్ తెలిపారు. ఇకముందు మెరుగైన ఫలితాలు తీసుకొస్తామని అవకాశాలు ఉన్నాయనితెలిపారు.

## పోశానిపేట ఎం.పి.యు.పి.ఎస్ పాఠశాల 71 వ వార్షికోత్సవం



**కథలాపూర్ ఏప్రిల్ 22, (జనంసాక్షి )**
ఎంపీ యుపిఎస్ పోసానిపేట పాఠశాల 71 సంవత్సరాలు చేసుకుని 72 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవం పెంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం. అర్జున్, పీజీహెచ్ఎంలు ఆనందరావు, రాజేంద్రప్రసాద్, రాజయ్య, మరియు పాఠశాల ప్రధానో పాధ్యా యులు గుండేటి రవికుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు మాజీ సర్పంచ్ ఎం.జి.రెడ్డి, నరేష్ ఆకుల రాజేందర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ విద్యా విధానం

**కథలాపూర్,ఏప్రిల్-22,(జనంసాక్షి)**
కథలాపూర్ గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రీస్కూల్ మీలా గ్రాడ్యుయేషన్ నిర్వహించడం జరిగింది. మెటుపెల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ కే మణమ్మ అంగన్వాడీ కేంద్రంలో పోషణ తో కూడిన విద్య అందిస్తున్నారని , ప్రీస్కూల్ కార్యక్రమాలు రాష్ట్ర సెలబస్ ప్రకారం నిర్వహిస్తారని లబ్ధిదారులకు వివరించడం జరిగింది. పిల్లల యొక్క హాజరు శాతం పెంచాలని సూచించడం జరిగింది.

## మర్రిపల్లి పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
ఎంపీపీఎస్ మర్రిపల్లి పాఠశాలలో మంగళవారం 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యను పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాలకు వెళుతున్న సందర్భంగా ఆప్ చైర్ పర్సన్ మారం హరీష, ప్రధానో పాధ్యాయులు సుభాష్ రెడ్డి, వందన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా గ్రామీణ ఎంఈఓ కిషన్, హనుమాజీపేట కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు శ్రీకాంత్ రావు హాజరయ్యారు. ప్రభు త్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం వల్ల విద్యార్థు ల్లో బట్టి విధానం పోయి సృజనాత్మక ఆలోచన విధా నం పెంపొందుతాయన్నారు. మానసిక ఒత్తిడి లేని చదువుతోపాటు, అందరికీ అందుబాటులో పాఠశాలలు ఉంటాయన్నారు. వివిధ పోటీలను నిర్వహించగా గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపెల్లి సెక్రటరీ వినోద్, ఉపా ధ్యాయులు శ్రీధర్ రెడ్డి, రజని భవాని సిఆర్పి సంతోషి విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు

**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 22 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు మంగళవారం గ్రామీణ ఎమ్మార్వో అబుబాకర్ తెలిపారు. చట్టంలోని ముఖ్యమైన అంశాలు, నిబంధనలు, రైతులకు కలిగే ప్రయోజనాలు అధికారులు ప్రత్యక్షంగా వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామీణ మండలంలోని హనుమాజీపేట రైతు వేదిక నందు బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు, ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.



## రైల్వే ట్రాక్ పై మహిళ ఆత్మహత్యాయత్నం బ్లూ కోల్ట్ పోలీసులు స్పందించి కాపాడిన వైనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**




రైల్వే ట్రాక్పై మహిళ ఆత్మహత్య యత్నం చేసుకోబోతున్నరని తెలిసి కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ పోలీసుల వేగమైన స్పందనతో మహిళ ప్రాణాపాయం నుండి బయటపడింది ఈ సంఘటన కామారెడ్డి పట్టణం లో వారం చోటు చేసుకుంది పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ సిబ్బంది సాహసోపేత చర్యకు ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందచారు. సోమవారం రాత్రి సుమారు 21:20 గంటల సమయంలో, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్కు చెందిన బ్లూ కోల్ట్-1 బృందంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ PC-2577 బీ. నరసింహులు మరియు హోంగార్డు HG-412 ఆర్. వసంత్కు డ్యూటీ సమయంలో ఒక అత్యవసర కాల్ వచ్చింది. ఆ కాల్లో, జయశంకర్ కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్పై ఒక మహిళ ఆత్మహత్యకు యత్నిస్తున్నట్టు సమాచారం అందింది.సమాచారం అందిన వెంటనే సదరు బ్లూ కోల్ట్ బృందం వేగంగా స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ మహిళ ను రైల్వే ట్రాక్పై నుండి సురక్షితంగా రక్షించారు.తదనంతరం బాధిత మహిళకు మానసిక స్థైర్యం కలిగించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి, తగిన పర్యవేక్షణ కోసం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోల్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర, హృదయపూర్వకంగా అభినందించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో బోధన్ విద్యా వికాస్ విద్యార్థుల ప్రభంజనం

**బోధన్, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :**
ఇంటర్మీడియట్ ఫలితాలలో బోధన్ విద్య వికాస్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ సీనియర్ విభాగంలో గోవిందుల గగన్ 993, కొత్తపల్లి హర్షిత 984, సీనియర్ బైపిసి విభాగంలో సభాహత్ సమీన్ 987, ఒల్లెపు శృతి 987, ఎంఈసి సీనియర్ విభాగంలో ఎండి మునిఫుద్దీన్ 894, సిఇసి సీనియర్ విభాగంలో ముత్యాల అరవింద్ 885 సాధించగా ఎంపీసీ జూనియర్ విభాగంలో సాగంటి జాన్ వన్య 466, ఆంగోత్ వసంత్ 465, మిద్దెల సమన్విత 463, నేనావత్ ప్రతాప్ సింగ్ 462, మైసరి శ్రీకర్ 472, నాగ నిక్షిత్ 461, కడికొల్ల సాత్విక 461 బైపిసి జూనియర్ విభాగంలో తహూర తంసిల్ 437, ఆరీషా సమీన్ 432, సీఈసీ జూనియర్ విభాగంలో లడికే కుశాల్ 477, సి రోహన్ 470, ఎంఇసి జూనియర్ విభాగంలో ఫైజా నూరిన్ 456 మార్కులు సాధించారు.
ఈ విజయం సాధించిన మా విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లితండ్రులకు మరియు ఆధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల డైరెక్టర్ వై అనంత లక్ష్మి అభినందించారు.








# రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సత్తా చాటిన సాందీపని విద్యార్థులు














**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తా చాటారు. విభాగాల వారీగా చూస్తే మార్కులు ఇలా ఉన్నాయి. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను డి రచన 994, పి నేహ 994, వి విష్ణు ప్రియ 993, జి అమూల్య 993, ఎం భవాని 991, వై తేజస్వి 991, పి లాస్య 989, ఎన్ రుతేష్ 988, ఎం సుచరిత 988, ఏ సంజన 987, వై యశ్వంత్ 987, బి బువనేశ్వరి 986, కే రామకృష్ణదేవ్ 986, టీ ప్రసన్న 984, టీ స్ఫూర్తి 983, బి తేజ 983, జే వి గిరీష 982, టి విదూషి 981, సిహెచ్ శివ కార్తీక్ 980, బైపీసీ విభాగంలో ఎస్ సాయి రిష్వితరెడ్డి 993, బి భాగ్యలక్ష్మి 992, సర్వత్ ఫాతిమా మసీర 992, ఎండి సోఫియా బేగం 988, కే దేవదాస్ 988, జె రిత్విక్ 980, ఎం ఈ సి విభాగంలో కేశవ్ జాజు 900, ఎస్ ప్రత్యూష 894, సీఈసీ విభాగంలో ఫర్హానబేగం, 980, అక్షిత్ రెడ్డి 976 రాష్ట్రస్థాయి మార్కులతో ఆకట్టుకున్నారు. ఈ విద్యార్థిని విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందాన్ని తల్లిదండ్రులను కళాయాజమాన్యం అభినందించారు.





# మట్టిలో మాణిక్యం జీవన్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లాలోనికి ఓ మారుమూల గ్రామంలో మట్టిలో మాణిక్యంలా మెరిశాడు ఆ విద్యార్థి. అతను ఎవరో కాదు కాదేపురం జీవన్ చంద్ర. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గంలో గల బీర్కూర్ మండలానికి చివరి గ్రామం బరంగ్ ఏడ్గి. ఈ గ్రామం కామారెడ్డి –నిజామాబాద్ రెండు జిల్లాలకు సరిహద్దు గ్రామం. ఆ గ్రామంలోని వ్యవసాయ కూలీలైన కాదేపురం చిన్న గంగాధర్ అనిత దంపతుల ఏకైక కుమారుడు జీవన్ చంద్ర. ఈయన బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకొని, ప్రభుత్వం నిరుపేద దళిత విద్యార్థులకు చేయూతను అందించే బెస్ట్ అవలేబుల్ పథకంలో నస్రుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తాలో గల శ్రీ వెంకట సాయి విద్యానికేతన్ లో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుకున్నాడు. అనంతరం బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ 10వ తరగతులను అభ్యసించాడు. తదనంతరం బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ శివారులో గల తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో 916 మార్కులను సాధించి, ఇటు తల్లిదండ్రులకు అదేవిధంగా బరంగ్ ఏడ్గి గ్రామానికి అటు చదువుకున్న కళాశాలకు వన్నె తెచ్చాడు. ఇలాంటి ఆణిముత్యం మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## మున్సిపల్ అనుమతి లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మునిసిపల్ అనుమతి లేకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కాపీని తీసుకురావడం జరిగిందని, అయినా కూడా పట్టించుకోకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని , ప్రహరి గోడ నిర్మించి నప్పుడల్లా మేము అడ్డుకోవడం జరుగుతుందని చిదుగు హేమలత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిదుర హేమలత మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర పల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 85లో రెండు ఎకరాల 28 గుంటల భూమి కలదనీ ,సర్వేనెంబర్, 85లో బుర్ర జ్యోతికి ఎకరం భూమి కలదు, మొత్తం మా ఫ్యామిలీకి కలిపి మూడు ఎకరాల 28 గుంటల భూమి కలదనీ, అయితే జీవదాన్ కాన్వెంట్ వారు ఎలాంటి మున్సిపల్ అనుమతి లేకుండా మా భూమిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని గత 30 రోజులుగా , మా భూమిలో జీవదాన్ కాన్వెంట్ వారు మా భూమిని కబ్జా చేసి మా భూమిలో ప్రహరి గోడ నిర్మిస్తున్నారని ,మున్సిపల్ నుండి కమిషనర్ ఎలాంటి అనుమతి ఇవ్వ లేదని చెప్తున్నారని , కమిషనర్ చెప్పిన కూడా ప్రహరి గోడ నిర్మిస్తున్నారని, వారికి ఇప్పటివరకు రెండుసార్లు నోటీసులు పంపించడం జరుగుతుందనీ కమిషనర్ చెప్పడం జరిగిందని,మేము కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కాఫీ తీసుకవచ్చిన కావాలని మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, జీవదాన్ కాన్వెంట్ వారు మా భూమి కబ్జా చేసి ప్రహరి గోడ నిర్మిస్తుంటే , దేవునిపల్లి పోలీసులు వారికి సపోర్ట్ చేస్తున్నారనీ మా భూమినీ కబ్జా చేసి ప్రహరి గోడ నిర్మిస్తున్నటువంటి వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించడం లేదని ,నన్ను పోలీస్ స్టేషన్కు రావాలని అంటున్నారని , ఇప్పటికి మూడుసార్లు వెళ్ళడం జరిగిందని దయచేసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.



## ఇంటర్మీడియట్ ఫలితాలలో బోధన్ ఉషోదయ విద్యా సంస్థల విజయకేతనం

**బోధన్, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :**
మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉషోదయ జూనియర్ కళాశాల మరియు ఉషోదయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారు.ఈ మేరకు సీనియర్ ఎంపీసీ విభాగంలో ఎం హర్షిత 995, సిహెచ్ పూజిత 993, ఎం సాయి చరణ్ 992, కే ఓంకార్ 991, ఎం భాగ్యశ్రీ 990, సీనియర్ బైపిసి విభాగంలో ఆయేషా జహరీన్ 991, అదిబా అమ్రిన్ 989, సల్మా తబస్సుమ్ 988, సీనియర్ సిఇసి విభాగంలో అమీనా బేగం 977, సీనియర్ ఎంఈసి విభాగంలో ఎండి యూసుఫొద్దీన్ 929 లు మార్కులు సాధించడం జరిగిందన్నారు. అలాగే జూనియర్ ఎంపీసీ విభాగంలో కె హర్షిత 468, అదినా నాజ్ 466, ముధసిర్ 464, జూనియర్ బైపీసీ విభాగంలో ఖానా బతుల్ 437, ఆఫియా బేగం 436, తహుర తక్మీన్ 435, జూనియర్ సీఈసీ విభాగంలో ఫిర్దోస్ జహాన్ 491, జి సూరజ్ 481, జూనియర్ ఎంఈసి విభాగంలో ఏ శాలిని 487, హుమేర జహాజ్ 486 మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేయడం జరిగిందని యాజమాన్యం స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యార్థులను కళాశాల ఛైర్మన్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుష్యంత్, ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డి, ప్రసాద్ ల అభినందించారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలి..

### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి..

**రామగుండం, జనంసాక్షి:**
వరంగల్ జిల్లా ఎక్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న. బీఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ వేడుకలను అన్ని వర్గాల ప్రజల సహకారంతో విజయవంతం చేయాలనీ. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం రాత్రి రామగుండం పట్టణంలో కార్మిక సంఘాల నేత కౌశిక హరితో కలిసి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్తు కార్యాచరణ. కార్య కర్తలు ఎదుర్కొనే సమస్యలు తదితర విషయాలపై చర్చించారు. రజతోత్సవ సభకు ప్రజలు. పార్టీ అభిమానులు. కార్యకర్తలను తరలించే విషయాలు. ఏర్పాట్ల పై చర్చించారు బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్డుపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముదం శ్రీనివాస్. నాయకులు నారదాసు మారుతీ. సిరం శెట్టి శ్రీనివాస్. మద్దికుంట శంకర్. శివరాత్రి గంగాధర్. ఉప్పరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి కార్యాలయంలో వీవోఏలతో సమీక్షా సమావేశం

**ఎడపల్లి, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం వివోఏ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోర్త్ క్వార్టర్ పూర్తిగా ఎంట్రీ చేయాలని, లోన్ బీమా, యూనిఫార్మ్ క్లాత్ అందించడం, ఆడిట్, సురక్ష బీమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనిధి ఆర్ఎం రాందాస్, ఏపీఎం గంగారం, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాలలో క్షత్రియ విజయకేతనం







**ఆర్మూర్ ఏప్రిల్ 22 ( జనం సాక్షి):**
ఇంటర్ పరీక్ష ఫలితాలలో క్షత్రియ విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో అన్ని గ్రూపులలో ప్రథమ,ద్వితీయ సంవత్సర విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఏ లాస్య శ్రీ 465/470 హెచ్ టి నెంబర్ 254114331,ఏ వైష్ణవి 464/470 హెచ్ టి నెంబర్ 2545114963,ఎస్ నిర్ణయ శ్రీ 463/470 హెచ్ టి నెంబర్ 254514096,సిహెచ్ హర్షిని 463/470 హెచ్ టి నెంబర్ 254514668, షిండే సాక్షి 463 /470 హెచ్ టి నెంబర్ 2545114793, శ్రేయస్ 463/470 హెచ్ టి నెంబర్ 2545114746, బైపిసి గ్రూపులో జే ఐశ్వర్య 434/440 హెచ్ టి నెంబర్ 254511 6220, మహిషా ఫాతిమా 432/440 హెచ్ టి 254516208, ఎం సాత్విక్ 432/440 హెచ్ టి నెంబర్ 2545114325,ఎం ఈ సి గ్రూపులో గద్వానీ పార్క్ 468/500 హెచ్ టి నెంబర్ 2545114809,సిఈసి గ్రూపులో తనిష్క కుమారి 488/500 హెచ్ టి నెంబర్ 254515201, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో టి మధురిమ 991/1000 25452113754,కే అలేఖ్య 987/1000 హెచ్ టి 2545213496,ఎన్ ధరణి 983/1000 హెచ్ టి 2545214662,బి అనుష్క 980/1000 హెచ్ టి నెంబర్ 2545214197,బైపిసి గ్రూపులో కీర్తన 991/1000 హెచ్ టి నెంబర్ 2545214027,జి శ్రీకృతి 985 హెచ్ టి నెంబర్ 2545214359,కుత్సియా 981/1000 హెచ్ టి నెంబర్ 2545213619,హరి వర్ధిని 981/1000 హెచ్ టి నెంబర్ 2545214352, ఎంఇసి గ్రూప్ లో బదాని లీషా 978/1000 హెచ్ టి 2545214658, సిఇసి గ్రూపులో బి అక్షయ 959/1000 హెచ్ టి నెంబర్ 2545213566 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ చరవాణితో మాట్లాడుతూ అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో పట్టుదలతో చదివి విజయాలను సాధిస్తున్నారని,దూరపు కొండలు నొప్పు అనే సామెత ను గుర్తుచేస్తూ హైదరాబాదు యొక్క చదువు మన ఆర్మూర్ పట్టణంలో లభిస్తుందని,ఇప్పుడు వచ్చిన మార్కులు మా యొక్క క్షత్రియ జూనియర్ కాలేజీ పిల్లలు సాధించిన ఫలితాలేనని,కొన్ని విద్యాసంస్థలు మాత్రం ఇతర బ్రాంచ్, కళాశాలల యొక్క మార్కులు చూపెడుతూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని తల్లిదండ్రులు గమనించగలరని కోరారు. అత్యుత్తమ ఫలితాలు రావడానికి శిక్షణ నిచ్చిన అధ్యాపకులను సహకరించిన తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం,ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి అల్జాపూర్ గంగాధర్,సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అక్షయ్,పరీక్షిత్తు, ఉపాధ్యాయులు ఆఫీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ కు ఘన నివాళులు

**బోధన్, ఏప్రిల్ 22 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలో మంగళవారం సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 155వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల దండ వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య మాట్లాడుతూ, 1917లో రష్యాలో విప్లవం విజయవంతం చేసిన గోప్ప మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ అని కోనియాడారు. సామ్రాజ్యా వాదానికి వ్యతిరేకంగా పోరాడడమే లెనిన్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. మార్క్స యిజాన్ని ఆచరణలో అమలు చేసి చూపినవాడు లెనిన్ అని వరదయ్య తెలిపారు.దోపిడీ పీడన లేని నూతన సమాజాన్ని ఆకాంక్షీన వాడు లెనిన్ అని పేర్కొన్నారు. రష్యా ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నేడు ఉన్నది అంటే కామ్రేడ్ లెనిన్ వేసిన సోషలిస్టు పూనాదులే కారణం అని వరదయ్య అన్నారు. ప్రతీ కమ్యూనిస్టు లెనిన్ స్ఫూర్తితో నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పోరాడాలని పిలుపు ఇచ్చారు. లెనిన్ జయంతి నాడే భారతదేశంలో సిపిఐ (ఎం-ఎల్ )పార్టీ ఆవిర్భావం జరిగిందని తెలియచేశారు. సిపిఐ (ఎం-ఎల్ )పార్టీ నాయకత్వంలో దేశంలో నగ్జల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. ఆదివాసీలకు, దళితులకు లక్షల ఎకరాల భూములను పంచడం జరిగిందన్నారు. బడా బూర్జువా, భూస్వామ్య, దళారీ పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు రాజ్ కుమార్, లక్ష్మణ్ గౌడ్, పేటసాయిలు, బండారి గంగాధర్, సాయాగౌడ్ తదితరులు పాల్గోన్నారు.




# ఇంటర్ ఫలితాలలో ఎస్ ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**
మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఎస్ ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరచారు.
ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో వి ఇందువర్షా వెయ్యి మార్కులకు గాను 991,ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం శ్రీ చరణ్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించారు.టి శ్రీజ సిఇసి 600 మార్కులకు గాను 461 మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతు కష్టపడి చదివితే ప్రతి విద్యార్థి జీవితంలో మంచి స్థాయిలో ఉంటారని తెలియజేశారు.కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులను, తల్లిదండ్రులను మరియు అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీఈఓ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ ఎస్ ఆర్ కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దత్తాత్రి,డీన్ నవీన్ కుమార్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహేష్ కుమార్,బాల్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో వి ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఏ.పూర్వజ బైపిసిలో వెయ్యి మార్కులకు గాను 994, విద్వేష్ ఎంపీసీ 993,నందిని సీఇసీ 935,ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మైథిలి ఎంపీసీలో 470 మార్కులు గాను 467, నవోదయ బైపిసిలో 440 మార్కులకు గాను 434 సీసీలో అనన్య 491, వొకేషన్ ఫలితాలలో అఖిల ఎం పి హెచ్ డబ్ల్యు 496, ప్రభంజన్ ఎం ఎల్ టి -488, ఈ టి విభాగంలో జస్వంత్ 464,విద్యార్థులు వివిధ గ్రూపులలో స్టేట్ టాపర్లుగా నిలవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం విద్యార్థులకు పుష్పగుచ్ఛం, మెమెంటోలు అందించి, ప్రతీ సంవత్సరము విఆర్కే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నందుకు సీఈవో ప్రిన్సిపల్, అధ్యాపకులను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వి ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో వివిధ గ్రూపులలో స్టేట్ టాపర్లుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని ఉన్నత లక్ష్యాలతో ఉత్తమ మార్కులతో జూనియర్ విద్యావ్యవస్థలో నూతన ఒరవడి సృష్టించడం వి ఆర్ కే జూనియర్ కళాశాల విద్యార్థులకు సొంతమని అన్నారు.మరియు ఇంత గొప్ప విజయాన్ని అందించి ఉన్నత ర్యాంకులను తీసుకువచ్చిన ప్రతి విద్యార్థికి మరియు తల్లిదండ్రులకి, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీఈఓ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ శంకర్ ,డీన్ నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ దత్తాత్రి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.










# విజయవంతం గా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్న వైద్య బృందానికి అభినందనలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :**
పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 సంవత్సరాల వయస్సు గల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్‌తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏప్రిల్ 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రేమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం మరియు డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ పర్యవేక్షణలో ఏప్రిల్ 22న శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించామని, ఇప్పుడు పేషెంట్ కండిషన్ నిలకడగా వుందని తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 సంవత్సరాల వయసు గల ఆసియ తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారు. తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త శ్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించగా డ్యూటీ లో వున్నా డా. ప్రియాంక, డా. రామం మరియు డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ గారు సకాలంలో స్పందించి ఆ మహిళా కు అవసరం అయినా రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతరమైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## ఊషన్నపల్లి పాఠశాలకు ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డు

- పిల్లల ప్రతిభ ఆధారంగా ఎంపిక
- ఉపాధ్యాయుల కృషితో ఫలితాల సాధన

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం) 'ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డుకు' ఎంపికైంది. ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్ లు మంగళవారం పెద్దపల్లి జిల్లా విద్యాశ్ధికారి డి. మాధవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పాఠశాలలోని పిల్లలు తెలుగు, ఆంగ్లం భాషాంశాలను అనర్గళంగా చదవడంతో పాటు గణిత చతుర్విధ ప్రక్రియల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఈ అవార్డు వచ్చింది. గతంలో ఎఫ్ఎల్ఎన్ లో పాఠశాల పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచినందుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ స్కూల్ అవార్డు' అందుకున్నారు. ఇప్పుడు 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 'ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డు' రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, స్కూల్ చైర్మన్ పెండ్లి స్వరూప, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, కాంప్లెక్స్ హెచ్.ఎం. నరెడ్ల సునీత, మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



## రోడ్డు ప్రమాద బాధితునికి లయన్స్ క్లబ్ ఆర్థిక చేయూత

**ఎలిగేడు,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కెందే కలమ్మ-హనుమంతు ల కుమారుడు కెందే శేఖర్ అనే 21 సంవత్సరాల యువకుడు కరీంనగర్ లోని అపోలో ఆసుపత్రిలో చేరడంతో వైద్యులు పరీక్షించిన అనంతరం అతడి కుడి కాలును తొలగించివేశారు.ఈ సందర్భంగా శేఖర్ మిత్రులు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ సహాయం కోరగా వెంటనే స్పందించిన క్లబ్ ప్రతినిధులు మంగళవారం ఆసుపత్రిలో శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అతని తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ,పూర్తిగా కోలుకున్న తర్వాత ప్రమాదంలో కోల్పోయిన కాలు స్థానంలో కృత్రిమ కాలును అమర్చడానికి తమ సాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సేవా తత్పరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. అనంతరం సహకరించిన లయన్స్ క్లబ్ కు బాదిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, కోశాధికారి పూసాల సాంబమూర్తి, ఆడెపు సదానందం, బాధిత కుటుంబ సభ్యులు,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఐపిఇ 2025 ఫలితాలలోగాయత్రి జూనియర్ కళాశాల విజయ కేతనం

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన ఫలితాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం బై.పి. సి విద్యార్థిని సాన మెహవీన్ కి 440 గాను 436 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, రాణియా షిఫా 427/440. బి వంశిక 420/440 మార్కులను సాధించింది. వీటితోపాటు అలాగే యం.పి. సి లో కే అనుశ్రీ కి 470 గాను 464 మార్కుల తో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది, శ్రీ హర్షిని 457/470, వందన 455/470 మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో హిద్య 1000 మార్కులకు గాను 974 సాధించారు .బైపీసీ విభాగంలో స్పందన 1000 మార్కులకు గాను 962 సాధించారు, వీటితోపాటు ఎంపీసీలో బి,అజయ్ 966 /1000, మేకల ఉమా 942 /1000. టి వెంకట సాయి 932 /1000. మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అల్లంకి శ్రీనివాస్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## పెద్దపల్లి బస్టాండ్ కు మౌలిక వసతులు



**పెద్దపల్లి,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
పెద్దపల్లి బస్టాండ్ మైదానంలో గత సంవత్సరం భారీ వర్షాలతో గుంతలు పడి బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం ఆదేశాల మేరకు పెద్దపల్లి స్టేషన్ మేనేజర్ కె ఆర్ రెడ్డి చొరవతో రాజీవ్ రహదారి మరమ్మత్తులో భాగంగా రోడ్డు లెవెల్ తీసిన సూర మట్టిని రోడ్డు కాంట్రాక్టర్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ కమిషనర్ సహకారంతో బస్టాండ్ గ్రౌండ్ లెవెల్ నింపి గుంతలు లెవెల్ చేసినామని స్టేషన్ మేనేజర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ను ఒప్పించి పెద్దపెల్లి జిల్లాలో బస్ డిపో ఏర్పాటుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడంతో సంతోషాన్నిస్తుందని అలాగే పెద్దపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకారం కూడా ఉందని గుర్తు చేశారు.అలాగే బస్టాండులో వేసవికాలం ఎండకి ప్రయాణికుల సౌకర్యార్థం వాకర్స్ అసోసియేషన్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా పోషక పక్వాడ కార్యక్రమం: సిడిపిఓ కవిత

### - అంగన్వాడి కార్యాలయంలో పోషక పక్వాడ కార్యక్రమం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
అన్ని అంగన్వాడి కార్యాలయాలలో పోషక పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్టు సిడిపిఓ కవిత తెలిపారు. మంగళవారం సుల్తానాబాద్ జవహర్ నగర్ అంగన్వాడి కార్యాలయం లో జరిగిన పోషక పక్వాడ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఫ్రీ స్కూల్ మేళ 1000 పోషక పక్వాడా లో భాగంగా పిల్లలకు బాలమృతం తినిపించడం వల్ల కలిగే లాభాలను పౌష్టిక ఆహార లాభాలపై వివరించారు. అంతేకాకుండా 1000 రోజులపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ కవిత సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, అంగన్వాడీ టీచర్లు అమీరీ శెట్టి మేఘమాల,స్వాతి ,గర్భిణీలు, బాలంతలు, తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.



జనంసాక్షి

# అంబేద్కర్ విగ్రహా నిర్మాణ జెండా గద్దె కూల్చిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కు వినతి పత్రం

**- చర్యలు తీసుకోవాలని సూచించిన వడ్డేపల్లి రామచంద్రం**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 22 (జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో ఇటీవల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహా నిర్మాణ జండా గద్దెను కూల్చిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని సోమవారం ఎన్టిపిసి గెస్ట్ హౌస్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నేతలు మామిడిపల్లి బాపయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడిపల్లి బాపయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మంచరామి గ్రామంలో కుల వివక్షత పెరిగిపోయి హత్యల వరకు దారి తీసే ప్రమాదాలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇదే గ్రామంలో ఎస్సీ మహిళలు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంటలు వండితే పాఠశాలలో చదువుతున్న వివిధ కులాలకు చెందిన విద్యార్థులు తినవద్దని బహిష్కరించారని, అంతేకాకుండా అదే గ్రామంలో దళితులను చెట్లకు కట్టేసి కొట్టిన సంఘటనలు కూడా ఉన్నాయని, పాలేరుగా పనిచేస్తున్న వ్యక్తులను కొట్టి చంపిన సంఘటనలు కూడా కొ ల్లలుగా ఉన్నాయని తెలిపారు. నేడు మంచరామి గ్రామ ముఖ్య కూడలిలో గ్రామానికి చెందిన ఎస్సీ యువకులు అంబేద్కర్ విగ్రహావిష్కరణ జెండా గద్దె నిర్మాణం చేస్తే, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే అట్టి విగ్రహాన్ని చూస్తూ మేము ఎలా నడవాలంటూ గ్రామానికి చెందిన కొన్ని బిసి వర్గాలు రాత్రి సమయంలో కరెంటును తీసివేసి అంబేద్కర్ విగ్రహ నిర్మాణ జండా గద్దెను కూల్చివేయడం మరొకసారి ఆ గ్రామంలో ఉన్నటువంటి కుల వివక్షత అర్థం అవుతుందని మామిడిపల్లి బాపయ్య తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయాలనుకుంటున్న యువకులపై కూడా దాడులు జరిగే ప్రమాదం ఉందని, గ్రామానికి చెందిన ఎస్సి యువకులపై దాడులు జరిగితే దానికి పూర్తి బాధ్యత గ్రామానికి చెందిన బీసీలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇచ్చి, జెండా గద్దెను కూల్చిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేస్తామని మామిడిపల్లి బాపయ్య హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియాఅంబేద్కర్ సంఘం నాయకులు బొంకూరు మధు లంక సదయ్య,కోటగిరి పాపయ్య,సంకనపల్లి లక్ష్మణ్,తిప్పారపు లక్ష్మణ్,కల్వల శ్రావణ్,ఓదెల సంపత్,సింగారపు చంద్రమౌళి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు**

సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :
రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండి చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం ప్రాథమిక పరపతి సహకార సంఘం చిన్నకల్వల ఆధ్వర్యంలో మండలంలోని పెర్కపల్లి మియాపూర్ రెబ్బల్ దేవ్ పల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాలలో రైతుల వరి ధాన్యాన్ని విక్రయించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో వడ్ల కటింగ్ చేసి రైతులను నట్టేట ముంచారని అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎలాంటి అవినీతికి తావు లేదని రైతులను రారాజు లుగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. రైతుల కళ్ళలో సంతోషం ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు తో పాటు మాజీ సర్పంచ్ మేకల పోచం, సంఘ సీఈవో రమేష్ తో పాటు సింగిల్ విండో డైరెక్టర్లు సంఘ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.



# లెనిన్ 155వ జయంతి..సీపీఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం..

**- లెనిన్ పోరాట స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు పోరాడుదాం..**

గోదావరిఖని, జనంసాక్షి :
సీపీఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం..మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు,రష్యా విప్లవ నేత, శ్రామిక వర్గ వీరపుత్రుడు వీ.ఐ.లెనిన్ 155వ జయంతినీ మంగళవారం గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడారు. లెనిన్ 1870 ఏప్రిల్ 22లో రష్యాలో ఓల్గానది ఒడ్డున ఒక చిన్న పట్టణం.. ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడని..అతని తల్లిదండ్రులు కూడా అభ్యుదయ భావాలు కలిగిన వారన్నారు. సహజంగానే ఆ భావాలతో పెరిగినాడని తన అన్నను ఆదర్శంగా తీసుకొని కష్టపడుతూ చదువులో కూడా తోటి విద్యార్థుల కంటే ముందు వరుసలో నిలిచే వాడన్నారు. చదువుకుంటూనే మార్క్సిజన్ని అధ్యయనం చేస్తూ కార్మికవాడలో..గ్రామీణ ప్రాంతాలు..పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల వద్దకు వెళుతూ విషయాలు తెలుసుకుని వారికి సంబంధించిన రచనలు చేసేవాడని పేర్కొన్నారుదున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయకు విప్లవాన్ని విరుచుగా చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించామని, ఆ వెలుగులోనే సిపిఐ (ఏంఎల్) ప్రయాణిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ అధ్యక్షత వహించగా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఐ.రాజేశం, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, కొండ్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, సమ్మెట తిరుపతి, పెరుక వెంకటస్వామి, రమేష్, సదయ్య, దుర్గం పోచయ్య, నారాయణ, ప్రవీణ్, ప్రేమ్కుమార్, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.







# ఇంటర్లో శ్రీవాణి విద్యాసంస్థల ప్రభంజనం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో ప్రకటించిన ఫలితాలలో శ్రీవాణి కళాశాల విద్యాసంస్థల విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారు. టాప్ మార్కులు సాధించి రాష్ట్ర జిల్లా స్థాయిలో మార్కులు సాధించినట్లు శ్రీవాణి విద్యాసంస్థల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక తెలిపారు. నేహా వర్మ రాముని పల్లి 988/1000, అక్షయ శాస్త్రి నగర్ 982/1000, సిహెచ్ శివకుమార్ రేగడి మద్దికుంట 978/1000, నజ్మీన్ 975, నిదాకానం963, సమీరా 972, మనుజ460, కక్షిత 451, అభినయ 431, ప్రత్యక్ష 429, అర్తి దేవి459, పార్కులను సాధించారు. వీరిని రేకులపల్లి శశాంక అభినందించారు. ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్ బండారి కమలాకర్ పాల్గొన్నారు.

# ఇంటర్లో,మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :** ఇంటర్ ఫలితాల్లో మండలంలోని గర్రెపల్లి మోడల్ పాఠశాల విద్యార్థినీలు ప్రభంజనం సృష్టించారు. మోడల్ పాఠశాలకు చెందిన స్వప్న ,అక్షిత ,శ్రేయ ,శిరీష ,అక్షిత ,సన్మిత లు అత్యధిక మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్ అభినందించారు.





# పాఠశాలల వసతుల పై పరిశీలన సమీక్ష సమావేశం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ మండలంలో ఎంపిక చేయబడిన 30 ప్రభుత్వ పాఠశాలల్లో కరీంనగర్ డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులు రాచల్ జ్యోతి,జీవనజ్యోతి కళ్యాణి వెరిఫికేషన్ నిర్వహించారు దీనిలో భాగంగా యుడైస్ ప్లస్ లో నమోదు చేసిన సమాచారం క్రాస్ వెరిఫికేషన్ కోసము 30 పాఠశాలలను ఏప్రిల్ 16 నుండి 21 వరకు ప్రత్యక్షంగా పాఠశాలలను సందర్శించి పాఠశాల భవనాలు, తరగతి గదులు, మూత్రశాలలు, త్రాగునీరు,ల్యాబ్ ఫర్నిచర్,క్రీడా స్థలం, యూనిఫాం,పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన కిచెన్ గార్డెన్,విద్యార్థులు ఉపాధ్యాయుల వివరాలను సేకరించారు అని తెలిపారు. డైట్ కాలేజీ శిక్షణ ఉపాధ్యాయులను సిఆర్పిలు ఎంఈఓ సమన్వయపరిచారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి ఎంఆర్పి సిబ్బంది డైట్ కాలేజీ కరీంనగర్ శిక్షణ ఉపాధ్యాయుల యొక్క సేవలను కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు వి.సదానందం,జి. రామచంద్రం, వి.కిరణ్ కుమార్, మంజుల,ప్రియాంక, సీసీఓ రజియా,ఎంఐఎస్ ప్రియాంక పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటా..

## - ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



గోదావరిఖని, జనంసాక్షి :

పారిశుద్ధ్య కార్మికులకు ఇల్లు లేని ప్రతి కార్మికునికి ఇల్లు కట్టించే బాధ్యత మీ కుటుంబ సభ్యుడిగా నాది అని ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ అన్నారు.మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్‌టిపీసీ టీటీఎస్ కాకతీయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు.వారి సంక్షేమం కోసం ప్రభుత్వం, తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్మికుల అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సదరు కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్మికులకు నూతన దుస్తులు అందిస్తూ, వారి ఆరోగ్యం, రక్షణ, భద్రత పట్ల మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని అన్నారు. కార్మికులకు మరిన్ని సౌకర్యాలు, భద్రతా పరికరాల కల్పనపై త్వరలోనే మరో సమావేశం నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**

స్థానిక మున్సిపాల్, ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్.అనంతరం ఆయన మాట్లాడుతూ చలివేంద్రం అనేది ప్రజల దాహాన్ని తీర్చేందుకు కొత్తకుండలో మంచినీటిని నింపడం వల్ల నీరు చల్లగా ఉంటుందని, ప్రజలకు ఎక్కువ దాహం వేసవికాలంలో ఉంటుందన్నారు.వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ముఖ్యంగా పేదవారికి చలివేంద్ర కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# యువత రక్తదానంతో గొప్ప అనుభూతిని పొందాలి..

## – యువమిత్ర అధ్యక్షులు ఈదునూరి శంకర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**

యువత రక్తదానంతో మరొకరికి ప్రాణదాతలుగా నిలుస్తున్న గొప్ప అనుభూతిని పొందాలని యువత సమాజ హితం కోసం రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా మార్చుకోవడం ఒక బాధ్యతగా తీసుకోవాలి రక్తదానంతో సేవాతత్వం అలవర్చుకుని పరోపకారిగా ఉండాలి అని రామగుండం యువ మిత్ర సేవా సమితి అధ్యక్షులు సామాజికవేత్త, ఈదునూరి శంకర్ అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో యువ మిత్ర ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన కాసర్ల రఘువరన్ తన జన్మదినం సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశాడు. అదేవిధంగా కొంతమంది యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు ఈ సందర్భంగా శంకర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ సంపత్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది ఎండి అన్వర్, స్వప్న, యువమిత్ర నాయకులు జనగామ శరన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకతీయ జూనియర్ కళాశాల ప్రభంజనం



గోదావరిఖని, జనంసాక్షి :

స్థానిక శ్రీకాకతీయ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది.మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో శ్రీకాకతీయ జూనియర్ కళాశాల చరిత్ర తిరగరాసింది. ఎంపీసీ-2వ విభాగంలో జి.హసినా (994), జి.అమృతవర్షిణి (991), బైపీసీ-2వ విభాగంలో హఫ్సా యామిని (992), సీఈసీ-2వ విభాగంలో కె.సాహితి (982), ఎం.స్పందన (982), ఎంపీసీ-1వ విభాగంలో అర్చన (467/470, పి.అక్షయ (466/470), బైపీసీ-1వ విభాగంలో జై ప్రశాంత్ (434/440), వై.శ్రీవల్లి (466/470), సీఈసీ-1వ విభాగంలో అఫ్ష బేగం (488/500), రమీష ఇఫ్రమ్ (486), ఎంఈసీ-1వ విభాగంలో అక్సా ఫిర్‌దోస్ (467/500), సయ్యద్ ముజామిలున్నిసా (సీఈసీ-486) అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఉపేందర్, అకాడమి ప్రిన్సిపాల్ ఎం.కుమార్, అధ్యాపకులు అభినందించారు.

# మెరిట్ స్కాలర్‌షిప్ సర్క్యులర్ విడుదల చేసిన యాజమాన్యం..

## - ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ వెల్లడి..

గోదావరిఖని, జనంసాక్షి :

సింగరేణిలో ఏఐటియుసి కృషితో యాజమాన్యం మెరిట్ స్కాలర్ షిప్ సర్క్యులర్ జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికుల పిల్లలకు గతంలో 2000 ర్యాంక్ వచ్చి, ప్రభుత్వ కాలేజ్‌లో సీట్ వస్తే 10,000 రూపాయల స్కాలర్‌షిప్ వచ్చేదని, సంవత్సరానికి 57మందికి గాను 6 నుంచి 8మందికి మాత్రమే వచ్చేదని, దీని వల్ల చాలా మంది అర్హులైన కార్మికుల పిల్లలకు నష్టం జరుగుతుందని యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం జాతీయ స్థాయిలో పరీక్షలు ఉంటున్నాయి.ఎక్కువమందికి రావట్లేదని,దీనిపై గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ 2024 నవంబర్ 28న కొత్తగూడెంలో డైరెక్టర్-పా స్థాయి సమావేశంలో (స్ట్రక్చర్ మీటింగులో) మాట్లాడి 2000 ర్యాంక్ కు బదులుగా 8000 ర్యాంక్ వరకు వచ్చిన వారికి 10వేల రూపాయల నుండి 16వేల పారితోషికం (స్కాలర్‌షిప్)ఇవ్వడానికి యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.దీనిపై యాజమాన్యం సర్క్యులర్ కూడా జారీ చేసిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.కార్మిక సోదరులు ఏఐటియుసి కృషిని గమనించగలరని విజ్ఞప్తి చేశారు.

# రైల్వే ట్రాక్ పై మహిళ ఆత్మహత్యాయత్నం బ్లూ కోల్ట్ పోలీసులు స్పందించి కాపాడిన వైనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

రైల్వే ట్రాక్‌పై మహిళ ఆత్మహత్య యత్నం చేసుకోబోతున్నరని తెలిసి కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ పోలీసుల వేగమైన స్పందనతో మహిళ ప్రాణాపాయం నుండి బయటపడింది ఈ సంఘటన కామారెడ్డి పట్టణం లో వారం చోటు చేసుకుంది పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి టౌన్ బ్లూ కోల్ట్ సిబ్బంది సాహసోపేత చర్యకు ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందచారు. సోమవారం రాత్రి సుమారు 21:20 గంటల సమయంలో, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్-1 బృందంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ PC-2577 బీ. నరసింహులు మరియు హెూంగార్డు HG-412 ఆర్. వసంత్‌కు డ్యూటీ సమయంలో ఒక అత్యవసర కాల్ వచ్చింది. ఆ కాల్‌లో, జయశంకర్ కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై ఒక మహిళ ఆత్మహత్యకు యత్నిస్తున్నట్టు సమాచారం అందింది.సమాచారం అందిన వెంటనే సదరు బ్లూ కోల్ట్ బృందం వేగంగా స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ మహిళ ను రైల్వే ట్రాక్‌పై నుండి సురక్షితంగా రక్షించారు.తదనంతరం బాధిత మహిళకు మానసిక స్థైర్యం కలిగించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించి, తగిన పర్యవేక్షణ కోసం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన బ్లూ కోల్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర, హృదయపూర్వకంగా అభినందించారు.

